रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | बुधवार | ५ दिसम्बार, २००७/११ कार्तिक | खण्ड १४ |
| No. 2 | New Delhi | Wednesday | 5 December, 2007/11 Kartika | Vol. 14 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 5 డిశంబర్, 2007/11 కార్తీక | సంపుటము14 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 5th December, 2007/11 Kartika, 1929 Sarvajith

The Translations in Telugu of the following namely:-

(1) The Employment Exchanges (Compulsory Notification of Vacancies) Act, 1959 (Act No. 31 of 1959; (2) The Prevention of Seditious Meetings Act, 1911 (Act No. 10 of 1911); (3) The Mussalman Wakf Act, 1923 (Act No. 42 of 1923); (4) The Departmental Inquiries (Enforcement of Attendance of Witnesses and Production of Documents) Act, 1972 (Act No. 18 of 1972); (5) The Authoritative Texts (Central Laws) Act, 1973 (Act No. 50 of 1973); (6) The Government Management of Private Estates Act, 1892 (Act No. 10 of 1892); and (7) The Drugs (Control) Act, 1950 (Act No. 26 of 1950) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) ఉపాధికల్పనా కేంద్రముల (ఖాళీల తప్పనిసరి అధిసూచన) చట్టము, 1959 (1959 లోని 31వ చట్టము); (2) దేశద్రోహ సభల నివారణ చట్టము, 1911 (1911 లోని 10వ చట్టము); (3) ముసల్మాను వక్ఫు చట్టము, 1923 (1923 లోని 42వ చట్టము); (4) శాఖాపరమైన పరిశీలనల (సాక్షులు హాజరగునట్లు, దస్తావేజులు దాఖలగునట్లు చేయు) చట్టము, 1972 (1972 లోని 18వ చట్టము); (5) ప్రాధికార పాఠముల (కేంద్ర శాసనములు) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము); (6) ప్రైవేటు ఎస్టేట్ల ప్రభుత్వ నిర్వహణ చట్టము, 1892 (1892 లోని 10వ చట్టము) మరియు (7) ఓషధుల (నియంత్రణ) చట్టము, 1950 (1950 లోని 26వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ముసల్మాను వక్ఫు చట్టము, 1923

(1923 లోని 42వ చట్టము)

(5 ఆగస్టు, 1923)

**వక్ఫు ఆస్తిని ఉత్తమ రీతిని నిర్వహించుటకును అట్టి ఆస్తుల విషయములో సరియైన లెక్కలను వ్రాసి ప్రచురించుటకును నిబంధనలు చేయుటకైన చట్టము.**

వక్ఫు ఆస్తిని ఉత్తమ రీతిని నిర్వహించుటకును అట్టి ఆస్తుల విషయములో సరియైన లెక్కలను వ్రాసి ప్రచురించుటకును నిబంధనలు చేయుట ఉపయుక్తమైనందున; ఇందుమూలముగ ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ముసల్మాను వక్ఫు చట్టము, 1923 అని పేర్కొనవచ్చును.

(2) ఇది 1956, నవంబరు 1వ తేదీకి అవ్యవహితపూర్వము, భాగము "బి" రాజ్యములలో చేరియుండిన రాజ్యక్షేత్రములు మినహా, యావద్భారతదేశమునకు విస్తరించును.

(3) ఈ పరిచ్ఛేదము తక్షణమే అమలులోనికి వచ్చును; మరియు

(4) రాజ్యప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టములోని మిగిలిన నిబంధనలు, లేక తాను నిర్దిష్టపరచు వాటిలో ఏవియైనను, రాజ్యములో, లేక రాజ్యమునందలి ఏదైన నిర్దిష్ట భాగములో, ఈ విషయమున తాను నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చునని ఆదేశించవచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, విషయగతమైన లేక సందర్భగతమైన విరుద్ధమేదేని ఉన్ననే తప్ప,—

(ఎ) "మేలు" అను పదపరిధియందు అతడు ముతవల్లి అయియున్న కారణ మాత్రముననే అతడు క్లెయిము చేయుటకు హక్కుకలిగియుండు ఏదైన మేలు చేరియుండదు;

(బి) "న్యాయస్థానము" అనగా జిల్లా న్యాయాధీశుని న్యాయస్థానము లేక ఉన్నత న్యాయస్థానము యొక్క సాధారణ ఆరంభిక సివిలు అధికారితాపరిధిలోపల, రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ విషయమున ఆ ఉన్నత న్యాయస్థానమునకు అధీనస్థమైనదని పేర్కొనబడినట్టి న్యాయస్థానము అని అర్థము;

(సి) "ముతవల్లి" అనగా వాగ్రూపమునగాని వక్ఫు ఏర్పాటు చేయబడిన ఏదైన పత్రము లేక లిఖితము క్రింద గాని లేక సమర్థ అధికారితగల న్యాయస్థానము ద్వారా గాని వక్ఫుకు ముతవల్లిగా నియమించబడిన ఎవరైన వ్యక్తి అని అర్థము, మరియు ఈ పదపరిధియందు నాయిబు-ముతవల్లి లేక ముతవల్లి కర్తవ్యములను నిర్వర్తించుటకు ముతవల్లిచే నియమించబడిన ఎవరేని వ్యక్తి మరియు, ఈ చట్టములో అన్యథా నిబంధించబడినట్లు తప్ప, ఏదైన వక్ఫు ఆస్తిని తత్సమయమున వ్యవహరించుచున్న ఎవరేని వ్యక్తి చేరియుండును;

(డి) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(ఇ) "వక్ఫు" అనగా మత విషయక, పుణ్యప్రద లేక ధార్మికమైనదని ముసల్మాను శాసనముచే గుర్తించబడిన ఏదేని ప్రయోజనముకై ముసల్మాను మతము నవలంబించిన వ్యక్తిచే శాశ్వతముగా సమర్పణ చేయబడిన ఏదేని ఆస్తి అని అర్థము; కాని ఈ పదపరిధియందు వక్ఫును ఏర్పరచిన వ్యక్తి తన కొరకు లేక తన కుటుంబములో ఎవరైనను లేక అనువంశీయులచే దాని క్రింద ఏదైన మేలును తత్సమయమున క్లెయిము చేయదగు ముసల్మాను వక్ఫులను శాసనమాన్యమొనర్చు
1913లో 6. చట్టము, 1913లోని 3వ పరిచ్ఛేదములో వర్ణించబడినట్టి ఏదైన వక్ఫు చేరి యుండదు.

## వివరముల కథనములు

వక్ఫులకు సంబంధించిన వివరములను అందచేయు బాధ్యత.

3. (1) ఈ చట్ట ప్రారంభము నుండి ఆరు మాసములలోపల ప్రతి ఒక ముతవల్లి, ఏ వక్ఫు ఆస్తికి అతడు ముతవల్లి అయిఉండెనో ఆ వక్ఫు ఆస్తి ఏ న్యాయస్థానపు-అధికారితాపరిధి స్థానిక హద్దులలో ఉన్నదో ఆ న్యాయస్థానమునకు లేక అట్టి రెండు అధిక న్యాయస్థానములలో ఏదైన ఒకదానికి, ఈ క్రింది వివరము లను కలిగియున్న కథనములను అందజేయవలెను; అవేవనగా:-

(ఎ) వక్ఫు ఆస్తిని ఆనవాలుపట్టుటకుగాను దానిని గూర్చి చాలినంత వర్ణన;

(బి) అట్టి ఆస్తి నుండి వచ్చు వెరశి వార్షిక ఆదాయము;

(సి) కథనము అందజేయబడిన తేదీకి పూర్వము అయిదు సంవత్సరములలో, లేక వక్ఫును ఏర్పాటు చేసినప్పటి నుండి గడచిన కాలావధిలో, ఏది తక్కువ అయిన ఆ కాలావధిలో వసూలు చేయబడినట్టి ఆదాయపు వెరశి మొత్తము;

(డి) వక్ఫు ఆస్తుల విషయములో వార్షికముగా చెల్లించదగిన ప్రభుత్వ రెవిన్యూ, మరియు సెస్సులు, మరియు అన్ని భాటకముల (రెంట్ల) మొత్తము;

(ఇ) ఖండము (సి) క్రింది వివరములకు సంబంధించిన కాలావధిలో ఖర్చు చేయబడినట్టి ఏదైన వ్యయములను గూర్చి అందుబాటులో ఉన్నట్టి వివరములపై ఆధారపడి, వక్ఫు ఆస్తి ఆదాయమును రాబట్టుటలో వార్షికముగా ఖర్చు చేయబడు వ్యయపు అంచనా;

(యఫ్) (i) ముతవల్లి వేతనము మరియు వ్యక్తులకు బత్తెముల కొరకు;

(ii) కేవలము మతసంబంధ ప్రయోజనముల కొరకు;

(iii) ధార్మిక ప్రయోజనముల కొరకు;

(iv) ఏదైన ఇతర ప్రయోజనముల కొరకు;

వక్ఫు క్రింద ప్రత్యేకముగా ఉంచబడిన మొత్తము; మరియు

(జి) విహితపరచబడినటువంటి ఏదైన ఇతర వివరములు.

(2) అట్టి ప్రతి ఒక కథనమునకు వక్ఫును ఏర్పరచిన పత్రము లేక లిఖితము యొక్క నకలును జతపరచవలెను, అట్టి పత్రము లేక లిఖితము ఏదియు నిష్పాదించబడనపుడు లేక దాని నకలు లభ్యముకానపుడు వక్ఫుయొక్క అరంభము, మూల స్వభావము మరియు ఉద్దేశములను గూర్చిన పూర్తి వివరములు ముతవల్లికి తెలిసియున్నంతమేరకు ఆ కథనములో ఉండవలెను.

(3) (ఎ) ఈ చట్టము ప్రారంభమైన పిమ్మట వక్ఫు ఏర్పాటు చేయబడిన యెడల, లేక

(బి) వక్ఫులను శాసనమాన్యమొనర్చు చట్టము, 1913 యొక్క 3వ పరిచ్ఛేదములో వర్ణించబడినట్టి వక్ఫు విషయములో, వక్ఫును ఏర్పాటు చేయుచున్న వ్యక్తి లేక అతని కుటుంబములోని ఎవరేని సభ్యుడు లేక అతని అనువంశీయుడు ఎవరైనను ఈ చట్టము ప్రారంభమున జీవించియుండి మరియు దాని క్రింద ఏదైన మేలును క్లెయిము చేయుటకు హక్కు కలిగియున్నయెడల, 1913లో 6.

ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన కథనమును, ఖండము (ఎ)లో నిర్దేశించబడిన సందర్భములో, వక్ఫు ఏర్పాటు చేయబడిన తేదీ నుండి లేక, అది వ్రాతమూలకమైన దస్తావేజు ద్వారా ఏర్పరచబడినచో, అట్టి దస్తావేజు నిష్పాదించబడిన తేదీ నుండి, లేక అరు మాసములలోపల, లేక, ఖండము (బి)లో నిర్దేశించబడిన సందర్భములో, సందర్భానుసారముగా, పైన చెప్పబడినట్టి మేలునకు హక్కు కలిగియున్న వ్యక్తి, లేక అట్టి వ్యక్తులలో ఎవరేని కడపటి ఉత్తరజీవి మరణించిన తేదీ నుండి ఆరు మాసములలోపల అందజేయవలెను.

4. (1) 3వ పరిచ్ఛేదము క్రింద ఏదైన కథనము అందజేయబడినప్పుడు, న్యాయస్థానము అది అందినట్లు నోటీసును న్యాయ సదనములో స్పష్టముగా కనపడు ఏదైన స్థలములో అంటించబడునట్లును, విహితపరచబడినట్టి ఇతర రీతి ఏదైన ఉన్నచో, అట్టి ఇతర రీతిలో ప్రచురించబడునట్లును చేయవలెను, మరియు అటు తరువాత ఏ వ్యక్తి అయినను అదనపు వివరములను లేక దస్తావేజులను అందజేయవలెనని ముతవల్లిని కోరుచు ఉత్తరువును జారీచేయుటకు విహితపరచబడిన ఫీజును జతచేసి, వ్రాతమూలకమైన అర్జీ ద్వారా న్యాయస్థానమునకు దరఖాస్తు చేయవచ్చును. వివరముల ప్రచురణ మరియు అదనపు వివరములకై అభ్యర్థన.

(2) అట్టి దరఖాస్తు చేయబడిన మీదట, న్యాయస్థానము, తాము సబబని తలచునట్టి పరిశీలన ఏదైన ఉన్నయెడల, అట్టి పరిశీలన జరిపిన పిమ్మట వక్ఫు యొక్క ఆరంభము, మూల స్వభావము లేక ఉద్దేశములకు లేక వక్ఫు ఆస్తి ఉన్న స్థితికి లేక నిర్వహణకు సంబంధించి పూర్తి సమాచారమును సేకరించు నిమిత్తము ఏదైన అదనపు వివరములు లేక దస్తావేజులు ఆవశ్యకమని తాము అభిప్రాయపడినచో, న్యాయస్థానము ఉత్తరువులో ఆదేశించునట్టి సమయములోపల అట్టి వివరములను గాని దస్తావేజులను గాని అందజేయవలెనని ముతవల్లిని కోరుచు అతనికి ఒక ఉత్తరువును తామీలు చేయించవచ్చును.

## లెక్కల వివరణ మరియు ఆడిటు

5. 3వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన కథనము అందజేసిన తేదీ తరువాత వచ్చు మార్చి ముప్పది ఒకటవ దినమునకు పిమ్మట మూడు మాసముల లోపల, మరియు అటు తరువాతి ప్రతి సంవత్సరములో మార్చి ముప్పది ఒకటవ దినము లెక్కల వివరణ.

నుండి మూడు మాసములలోపల, ప్రతియొక ముతవల్లి, అట్టి కథనము అందచేయబడిన న్యాయస్థానమునకు, అట్టి మార్చి ముప్పది ఒకటవ దినముతో అంతమగు పన్నెండు మాసముల కాలావధిలోపల లేక, సందర్భానుసారముగా, ఈ చట్టపు నిబంధనలు వక్ఫుకు వర్తించబడెడి సదరు కాలావధిలోని ఆ భాగములోపల తాను ఏ వక్ఫు తరఫున ముతవల్లిగా ఉన్నాడో ఆ వక్ఫు తరఫున అతడు స్వీకరించిన లేక ఖర్చుచేసిన డబ్బంతటిని గూర్చి, విహిత ప్రరూపములో మరియు అట్టి వివరములను కలిగియున్న సంపూర్ణ మరియు యథార్థమైన లెక్కల వివరణ నొకదానిని తయారుచేసి ఆ న్యాయస్థానమునకు అందజేయవలెను:

అయితే ఆ న్యాయస్థానము, ఈ పరిచ్ఛేదము క్రింద ఏదైన లెక్కల వివరణను అందజేయుటకు అనుమతించిన కాలావధిని పొడిగించుటకు తగినంత కారణమున్నదని తాము తృప్తిచెందినచో పొడిగించవచ్చును.

లెక్కల ఆడిటు. 6. ప్రతియొక లెక్కల వివరణను 5వ పరిచ్ఛేదము క్రింద న్యాయస్థానమునకు అందచేయుటకు పూర్వము ఈ క్రింది వారిచే ఆడిటు చేయబడవలెను:

(ఎ) ప్రసక్తిలో ఉన్న సంవత్సరములో, ప్రభుత్వమునకు చెల్లించవలసిన భూమి శిస్తు మరియు సెస్సులు ఏవేని ఉన్నచో వాటిని తీగబట్టుకొనిన తరువాత, రెండు వేల రూపాయలకు మించెడి వెరశి మొత్తము ఆదాయముగల వక్ఫు విషయములో, భారత కంపెనీల చట్టము, 1913 లోని 144వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వము ఇచ్చిన ధ్రువపత్రమును కలిగియున్న వ్యక్తి లేక ఈ చట్టము వర్తించు రాజ్య క్షేత్రములయందంతటను కంపెనీల ఆడిటర్లుగా వ్యవహరించుటకు హక్కుకలిగియున్నట్లు ఆ పరిచ్ఛేదము క్రింద ప్రఖ్యానించబడిన ఏదైన సంస్థ లేక అసోసియేషను సభ్యులలో ఒకరు, లేక (1913లో 7.)

(బి) ఏదైన ఇతర వక్ఫు విషయములో, సదరు న్యాయస్థానముచే సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఈ విషయమున ప్రాధికారము పొందిన ఎవరేని వ్యక్తి.

## సాధారణ నిబంధనలు

వక్ఫు నిధుల నుండి ఆడిటు ఖర్చులు మొదలగునవి చెల్లించుటకు ముతవల్లి హక్కుకలిగి యుండుట. 7. ఏదైన వక్ఫును ఏర్పరచుటకైన పత్రము లేక లిఖితములో ఏమి యున్నప్పటికిని, ప్రతియొక ముతవల్లి వక్ఫు ఆస్తి ఆదాయము నుండి, 3వ పరిచ్ఛేదము లేక 4వ పరిచ్ఛేదము క్రింద లేక ఈ చట్టము యొక్క ప్రయోజనముల కై వార్షిక లెక్కల తయారీ లేక ఆడిటు విషయములో ఏవైన వివరములను, దస్తావేజులను లేక నకళ్లను అందచేయుటకై అతనికి వీలు కలిగించు నిమిత్తము యుక్తముగా ఖర్చుచేసిన ఏవైన వ్యయములను అతనికి చెల్లించవచ్చును.

సత్యాపన. 8. 3వ పరిచ్ఛేదము లేక 4వ పరిచ్ఛేదము క్రింద అందచేయబడిన ప్రతియొక వివరముల కథనము, మరియు 5వ పరిచ్ఛేదము క్రింద అందచేయబడిన ప్రతియొక లెక్కల వివరణ, అది ఏ న్యాయస్థానమునకు అందచేయబడినదో ఆ న్యాయస్థానపు భాషలో వ్రాయబడవలెను మరియు వాదపత్రములను సంతకము చేయుటకును సత్యాపన చేయుటకును సివిలు ప్రక్రియా స్మృతి, 1908లో నిబంధించబడిన రీతిలో అది సత్యాపన చేయబడవలెను. (1908లో 5.)

9. ఏ వ్యక్తి అయినను, న్యాయస్థానము తెరిచియున్నపుడెప్పుడైనను, న్యాయ తనిఖీ మరియు స్థానపు అనుమతితోను మరియు విహితపరచబడిన ఫీజును చెల్లించిన మీదటను, నకళ్ళ. ఏదైన వివరముల కథనమును లేక 3వ పరిచ్ఛేదము లేక 4వ పరిచ్ఛేదము క్రింద న్యాయస్థానమునకు అందజేయబడిన ఏదైన దస్తావేజును, లేక 5వ పరిచ్ఛేదము క్రింద దానికి అందచేయబడిన ఏదైన లెక్కల వివరణను, లేక 6వ పరిచ్ఛేదము క్రింద ఆడిటు చేయబడిన ఏదైన ఆడిటు రిపోర్టును, విహిత రీతిలో తనిఖీ చేయుటకు, లేక నకలును పొందుటకు హక్కుకలిగియుండును.

## శాస్తి

10. 3వ పరిచ్ఛేదము లేక 4వ పరిచ్ఛేదము ద్వారా లేక క్రింద వక్ఫునకు శాస్తులు. సంబంధించిన వివరముల కథనమును లేక ఏదైన దస్తావేజును అందచేయవలెనని కోరబడిన లేక 5వ పరిచ్ఛేదము ద్వారా లెక్కల వివరణను అందచేయవలెనని కోరబడిన ఎవరైన వ్యక్తి, దానిని రుజువుపరచు భారము అతనిపై ఉండి యుక్తమైన కారణము లేకుండా, అతడు, సందర్భానుసారముగా, అట్టి కథనమును లేక దస్తావేజును తగిన సమయములో అందజేయకుండినచో, లేక తప్పుడుదని, తప్పుదారి పట్టించునదని లేక ఏదైన ముఖ్య వివరము అబద్ధమైనదని అతనికి తెలిసియున్న లేక విశ్వసించుటకు కారణమున్న కథనమును అందజేసినచో, లేక, లెక్కల వివరణ విషయములో, 6వ పరిచ్ఛేదములో కోరబడిన రీతిలో ఆడిటు చేయబడని వివరణను అందజేసినచో, అయిదు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతోను, లేక రెండవ లేక తనుపరి అపరాధము విషయములో, రెండు వేల రూపాయల దాక ఉండగల జుర్మానాతోను శిక్షించబడవలెను.

## నియమములు

11. (1) రాజ్యప్రభుత్వము, ముందుగా ప్రచురించిన తరువాత, రాజ నియమములు పత్రములో అధిసూచన ద్వారా, ఈ చట్టము యొక్క ప్రయోజనములను అమలు చేయు అధికారము. పరచుటకు నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించి మరియు పైన తెలిపిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండ, అట్టి నియమములు ఈ క్రింది విషయములన్నింటి కొరకు లేక వాటిలో వేటి కొరకైనగాని నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (జి) క్రింద ముతవల్లీలు అందజేయవలసిన అదనపు వివరములు;

(బి) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద న్యాయస్థానమునకు చేయబడు దరఖాస్తులపై చెల్లించదగు ఫీజు;

(సి) 5వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన లెక్కల వివరణ ఏ ప్రరూపములో అందజేయబడవలెనో ఆ ప్రరూపము మరియు అందుండవలసిన వివరములు;

(డి) 6వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన ఏదైన ఆడిటు నిమిత్తము ఆడిటర్లచే వినియోగించబడు అధికారములు, మరియు అట్టి ఆడిటర్ల రిపోర్టులలో ఉండవలసిన వివరములు;

(ఇ) 9వ పరిచ్ఛేదము క్రింద తనిఖీలను అనుమతించినందుకు మరియు నకళ్లను సరఫరా చేయుటకుగాను వరుసగా చెల్లించవలసిన ఫీజులు;

(ఎఫ్) ఈ చట్టము క్రింద న్యాయస్థానములకు అందచేయబడిన కథనముల, వివరణల, మరియు ఆడిటు రిపోర్టు యొక్కయు పత్రముల లేక లిఖితముల నకళ్ల యొక్కయు సురక్షితాభిరక్ష; మరియు

(జి) విహితపరచబడవలసిన లేక విహితపరచదగిన ఏదైన ఇతర విషయము.

(3) ఈ చట్టము క్రింద రాజ్య ప్రభుత్వము చేయు ప్రతి నియమము, అది చేయబడిన పిమ్మట వీలైనంత శీఘ్రముగా రాజ్య శాసనమండలి సమక్షమున ఉంచబడవలెను.

వ్యావృత్తులు. 12. ఈ చట్టములో నున్నదేదియు---

(ఎ) ఈ చట్టము వర్తించునట్టి రాజ్యక్షేత్రములలో దేవాదాయముల లేక ధర్మాదాయముల నియంత్రణ లేక పర్యవేక్షణ కొరకై నిబంధించునూ తత్సమయమున అమలునందున్న ఏదైన ఇతర అనుశాసనమునకు భంగము కలిగించదు; లేక

(బి) (i) ఏ వక్ఫు ఆస్తి ధర్మాదాయ కోశాధికారిచే, అడ్మినిస్ట్రేటరు జనరలుచే, లేక అధికారిక ట్రస్టీచే వ్యవహరించబడుచున్నదో ఆ వక్ఫు ఆస్తి విషయములో; లేక

(ii) ఏ వక్ఫు ఆస్తి సమర్థ అధికారితగల ఏదైన న్యాయస్థానముచే నియమించబడిన రిసీవరుచేగాని, లేక సమర్థ అధికారితగల ఏదైన న్యాయస్థానముచే లేక ఏదైన అనుశాసనము యొక్క నిబంధనల క్రింద వ్యవహరించుచున్న ఎవరైన ఇతర ప్రాధికారిచే నిర్ధారణ చేయబడిన లేక ఆమోదించబడిన పథకము క్రింద గాని వ్యవహరించ బడుచున్నదో ఆ వక్ఫు ఆస్తి విషయములో

వర్తించదు.

మినహాయింపు. 13. రాజ్యప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, ముసల్మాను సమాజములో ఏదైన నిర్దిష్ట శాఖయొక్క మేలుకొరకై ఏర్పాటు చేయబడిన లేక వ్యవహరించబడుచున్న ఏదైన వక్ఫును లేక వక్ఫులను, ఈ చట్టమునందలి లేక దాని యందలి ఏదైన నిర్దిష్ట నిబంధన యొక్క అమలు నుండి మినహాయించవచ్చును.

*****